
JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । సోమవారం 18-08-2025
Medchal - Malkajgiri । Monday 18-08-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 85 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 85 । Pages : 8 । ₹: 5

'అర్జున్ రెడ్డి' మూవీతో ఓవర్ నైట్ గుర్తింపు తెచ్చుకున్న షాలినీ పాండే ఆ తర్వాత కూడా పలు చిత్రాలలో నటించింది. అయితే 'అర్జున్ రెడ్డి' లాంటి సక్సెస్ కానీ, ఆ స్థాయి గుర్తింపు గానీ అమ్మడికి మరే సినిమాతోనూ దక్కలేదు. ఆశించిన స్థాయి విజయాలు దక్కకపోవడంతో తెలుగులో నిదానంగా ఫేడ్ అవుట్ అయిపోయింది షాలినీ. అనుష్క పాన్ ఇండియా మూవీ 'నిశ్శబ్దం' తర్వాత షాలినీ పాండే మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు. ధనుష్ హీరోగా నటిస్తూ, డైరెక్షన్ చేస్తున్న సినిమా 'ఇడ్లీ కడై'లో షాలినీ పాండే నటిస్తోంది. ఇందులో హీరోయిన్ గా నిత్యా మీనన్ చేస్తుండగా, హీరో చెల్లి పాత్రను షాలినీ పోషిస్తోంది.








# భారత్ విజయాలను ప్రశ్నించే హక్కుందా..?

**జయభేరి, ఢిల్లీ :**

యుద్ధం, దౌత్యం రెండిటిలోనూ అసలు నిజం ఏమిటనేది ఎప్పటికీ బయటకు రాదు.అది తప్పనిసరి పరిస్థితుల్లో బయటపడే ఒప్పుకోలు నుంచి వెలుగు చూస్తుంది. ఆపరేషన్ సిందూర్‌లో 138 మంది సైనికులకు పాకిస్తాన్ శౌర్య పతకాలు ఇవ్వడం అలాంటి ఒక ఒప్పుకోలే. కార్గిల్‌లో తమ పాత్రను ఎప్పుడూ ఒప్పుకోని పాకిస్తాన్..తమ సైనికుల మృతదేహాలను కూడా తిరస్కరించింది.కొన్నేళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్న వాదనను పాకిస్తాన్ ఖండిస్తున్నట్లుగానే నటిస్తూ చేయాల్సిందంతా చేస్తోంది. చివరికి భారత్ చెప్పిందే నిజమైంది. భారత సైన్యం ధాటికి పాకిస్తాన్ రక్తమోడిందనేది పచ్చి నిజం. శౌర్య పతకాలు ఎవరికిస్తారు.. ఎలాంటి ప్రాణత్యాగాలు చేయకుండానే ఇస్తారా..?138 మంది సైనికులకు పతకాలు ఇస్తున్నారంటే, వందల మంది గుర్తింపు లేకుండానే మిగిలిపోయారు. వారి మరణాలను పాక్ ఇక దాచిపెట్టలేదు. కార్గిల్ యుద్ధం తర్వాత పాకిస్తాన్ చేసిన అతిపెద్ద ఒప్పుకోలు ఇది. కార్గిల్‌లో 453 మంది చనిపోయారని పాక్ అంగీకరించింది, కానీ వాస్తవ సంఖ్య చాలా ఎక్కువ అని భారత్‌కు తెలుసు. తాజాగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ 36 గంటల పాటు కొనసాగింది. ఇప్పుడు 138 మంది పాక్ సైనికులకు ఆ దేశం శౌర్య పతకాలు ఇస్తోంది. అంటే కార్గిల్‌తో పోలిస్తే 36 గంటల పాటు జరిగిన ఆపరేషన్ సింధూర్‌లో

...మిగతాది 2 లో

# ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్



**ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై కసరత్తు ముమ్మరం చేసిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ).. ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ను బీజేపీ అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటన విడుదల చేశారు. సీపీ రాధాకృష్ణన్ స్వస్థలం తమిళనాడు.. గతంలో కోయంబత్తురు ఎంపీగా పనిచేసిన రాధాకృష్ణన్.. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. ఆయన గతంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఢిల్లీలో జరిగిన బీజేపీ పార్లమెంటరీ బోర్డ్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో ప్రధాని మోదీతో పాటు పార్టీ అగ్రనేతలు నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు.. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై చర్చించిన నేతలు సీపీ రాధాకృష్ణన్ ను ఫైనల్ చేశారు.**

**జయభేరి, ఢిల్లీ :**

చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ అక్టోబర్ 20, 1957న తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. ఆయన 2003 నుంచి 2006 వరకు తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. రాధాకృష్ణన్ తన రాజకీయ ప్రయాణంలో అనేక కీలక పదవులను నిర్వహించారు. ఆయన జూలై 31, 2024న మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు, ఆయన ఫిబ్రవరి 18, 2023 నుండి జూలై 30, 2024 వరకు జార్ఖండ్ గవర్నర్‌గా పనిచేశారు. మార్చి నుండి జూలై 2024 వరకు తెలంగాణ గవర్నర్‌గా, మార్చి నుండి ఆగస్టు 2024 వరకు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించారు. 1998, 1999లో కోయంబత్తూరు నుంచి లోక్‌సభకు రెండు సార్లు ప్రాతినిధ్యం వహించారు. బిజెపికి అనుబంధమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్), భారతీయ జనసంఘ్‌లతో ఆయన తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. బిజెపి తమిళనాడు అధ్యక్షుడిగా, రాధాకృష్ణన్ నదుల అనుసంధానం, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, అంటరానితనాన్ని నిర్మూలించడం వంటి అంశాలపై దృష్టి సారించి 93 రోజుల రథయాత్రను ప్రారంభించారు. పార్లమెంటులో, ఆయన వస్త్రాలపై స్టాండింగ్ కమిటీకి అధ్యక్షత వహించారు.. ఆర్థిక, ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన అనేక కమిటీలకు ప్రాతినిధ్యం వహించారు. కాగా.. ఈనెల 19న ఎన్డీఏ పార్లమెంటరీ బోర్డు సమావేశం జరగనుంది.



# తిరుమల కొండనిండా జనం

**జయభేరి, తిరుమల :**

తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడుతోంది.. శుక్రవారం నుంచి కొనసాగుతున్న భక్తుల రద్దీ అంతకంతకు పెరుగుతోంది. శ్రీవారి సర్వదర్శనం భక్తులకు గగనం అవుతుంది. టోకెన్ లేని భక్తులు స్వామివారిని సర్వదర్శనం చేసుకోవాలంటే 48 గంటల సమయం పడుతుందని టిటిడి ప్రకటించింది. ఆక్టోపస్ బిల్డింగ్ సర్కిల్ వరకు ఉన్న భక్తుల క్యూ లైన్ అలానే కొనసాగుతోంది. క్యూలైన్లోకి భక్తులు చేరుతూనే ఉండడంతో రద్దీ ఇలాగే కొనసాగే అవకాశం ఉందని టీటీడీ అంచనా వేస్తోంది. శుక్రవారం 77,043 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా హుండీ ఆదాయం రూ 3.53 కోట్లు వచ్చింది. శనివారం ఉదయం నుంచి వైకుంఠం 2, నారాయణగిరి షెడ్ల లో నిండిపోయిన భక్తులు ఆక్టోపస్ బిల్డింగ్ సర్కిల్ వరకు ఉన్న భక్తుల క్యూ లైన్ కొనసాగుతూనే ఉంది. వారాంతం మరోవైపు వరుస సెలవులతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేసిన అందుకు తగ్గట్లుగానే ఏర్పాట్లు చేస్తోంది. అయితే వసతి దర్శనం విషయంలో ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉంది. ఎంత త్వరగా భక్తులకు దర్శనం చేయించాలన్న పరిస్థితులు అనుకూలించని పరిస్థితి నెలకొంది. అంతకంతకు భక్తులు క్యూ లైన్ లో కి చేరుకుంటుండడంగా

...మిగతాది 2 లో

# ఉపేక్షించేది లేదంటూ వార్నింగ్

■ అనంతపురం ఘటనపై సీఎం చంద్రబాబు రియాక్ట్..

**జయభేరి, అమరావతి :**

టాలీవుడ్ స్టార్ హీరో, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ మనవడు.. జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించినట్టు సమాచారం. పార్టీకి చెడ్డపేరు వచ్చే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారని అంటున్నారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలతో అమరావతిలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్ సిక్స్ పథకాల అమలు, ప్రజల స్పందనతో పాటు ఇటీవల చోటుచేసుకున్న వివాదాస్పద ఘటనలు ప్రధాన చర్చకు వచ్చాయని చెబుతున్నారు. అనంతపురం ఎమ్మెల్యే వ్యాఖ్యలపై అసహనం.. కాగా అనంతపురం ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు పార్టీ ఇమేజ్‌కి తీవ్ర నష్టం చేస్తాయని సీఎం అభిప్రాయపడ్డారని పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. చిన్నపాటి విమర్శలు

...మిగతాది 2 లో





2 లో

# పేద మహిళలకు డబ్బు ఆశ చూపించి డీల్..

■ 20 ఏళ్ల నుంచి ఇదే దందా..

■ వెలుగులోకి సంచలన విషయాలు..

మేడ్చల్ అక్రమ సరోగసి సెంటర్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేట్ బషీరాబాద్ పోలీసుల దర్యాప్తులో సృష్టిని మించిన అక్రమాలు బయటపడ్డాయి. హైదరాబాద్‌లోని పలు ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలు పెట్టుకున్న నిందితురాలు నర్రెద్దుల లక్ష్మిరెడ్డి.. మేడ్చల్‌లోని చింతల్‌లో ఏకంగా కమర్షియల్ సరోగసి దుకాణమే తెరిచేసింది.



# మరింత తగ్గిన బంగారం ధర

■ భారీ పతనం.. గోల్డ్ రేట్ ఎలా ఉందంటే..

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఇవాళ్టి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.

భారతదేశంలో 24 క్యారెట్ల బంగారం ధర 10గ్రాములు రూ.1,00,960లు కాగా, 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ. 92,540లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,330లుగా ఉంది. అదే 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.92,900 లుగా ఉంది.

బెంగళూరు, ముంబై, చెన్నై, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,180, 22 క్యారెట్ల ధర రూ.92,750 ఉంది. ఇక, ఇవాళ్టి వెండి ధర విషయానికి వస్తే.. మనదేశంలో వెండి గ్రాము ధర రూ.126.20 ఉండగా, కిలో వెండి ధర రూ. 1,26,200లుగా ఉంది.

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఉపేక్షించేది లేదంటూ వార్నింగ్

కూడా ప్రతిపక్షానికి ఆయుధాలుగా మారుతాయని గుర్తుచేశారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా క్రమశిక్షణా చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. సంబంధిత ఘటనలో తప్పు లేకపోయినా.. తప్పుడు ప్రచారం జరుగుతుంటే వెంటనే బయటకు వచ్చి ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన అవసరం ఉందని నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. ఆముదాలవలస, గుంటూరు ఈస్ట్ ఘటనలపై ఆగ్రహం.. అంతే కాకుండా ఆముదాలవలస, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యేలపై వస్తున్న వార్తా కథనాలు కూడా సీఎం దృష్టికి వచ్చాయని అంటున్నారు. ఈ విషయంలో ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని.. వ్యక్తిగత చర్యలు పార్టీకి చెడ్డపేరు తెచ్చే పరిస్థితులు సృష్టిస్తే పార్టీ కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని నేతలకు దిశానిర్దేశం చేశారని చెబుతున్నారు. గ్రూపు తగాదాలు, వ్యక్తిగత విభేదాలు వల్ల పార్టీకి నష్టం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని సీఎం అన్నారట. ప్రతి నాయకుడు పార్టీ గౌరవాన్ని కాపాడేలా ప్రవర్తించాలని సూచించారట. మరోవైపు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్న స్త్రీశక్తి పథకం రాష్ట్రవ్యాప్తంగా అద్భుత స్పందన తెచ్చుకుందని సీఎం పేర్కొన్నారు. ఈ విజయాన్ని జీర్ణించుకోలేని వైసీపీ, తమ అనుబంధ మీడియాతో కలిసి తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. అందుకే ప్రతి నాయకుడు వెంటనే ప్రజల్లోకి వెళ్లి వాస్తవాలను తెలియజేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు భారీ విజయాన్ని సాధిస్తున్నాయని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇక అన్నదాత సుఖీభవ పథకం అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ర్యాలీలు, కార్యక్రమాలపై సీఎం ఆరా తీసినట్టు నేతలు పేర్కొన్నారు. పథకాల అమలులో ఎమ్మెల్యేలు, మంత్రులు యాక్టివ్ గా పాల్గొనాలని సీఎం ఆదేశించారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు.

## తిరుమల కొండనిండా జనం



గంటకు 4,500 మందికి భక్తులకు మాత్రమే దర్శనం చేయించగలుగుతున్నారు. క్యూలైన్లను క్రమబద్ధీకరించడం, భక్తులకు అన్న పానీయాలు సౌకర్యాలు కల్పించడంలో టిటిడి సక్సెస్ అవుతున్నా.. భక్తులకు అవసరం మేర వసతి కల్పించడం, సర్వదర్శనం రోజుల తరబడి కాకుండా కొన్ని గంటల వ్యవధిలోనే చేయించడం సాధ్యం కాకపోతోంది. భక్తులకు తగ్గట్లుగా ఏర్పాట్లు సౌకర్యాలు కల్పిస్తున్న టిటిడి క్యూలైన్లు, కంపార్ట్మెంట్లలో నిరంతరాయంగా శ్రీవారి సేవకుల ద్వారా అన్న పానీయాలు పంపిణీ చేస్తుంది. భక్తుల రద్దీ, క్యూలైన్లు దర్శన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న టీటీడీ ఉన్నతాధికారులు.. తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడుతుండడంతో శ్రీవారి సర్వదర్శనానికి రెండ్రోజుల సమయం పడుతోందని సహకరించాలని విజ్ఞప్తి చేస్తుంది. నందకం గెస్ట్ హౌస్ నుంచి ఆక్టోపస్ సర్కిల్ వరకు స్వామి వారి దర్శనానికి 48 గంటలు పడుతుందని అనౌన్స్మెంట్ చేస్తోంది. దాదాపు 5 కిలోమీటర్ల మేర భక్తుల క్యూ లైన్ ఉండగా వైకుంఠం 2 లోని 31 కంపార్ట్మెంట్లు, 9 నారాయణగిరి షెడ్లు నిండి ఆల్వార్ ట్యాంకు నుంచి ఆక్టోపస్ బిల్డింగ్ సర్కిల్ వరకు భక్తుల క్యూ లైన్ కంటిన్యూ అవుతోంది.
మరోవైపు స్వామివారి దర్శనానికి 48 సమయం పడుతుందని కొందరు భక్తులు వెనుతిరిగి పోతున్న పరిస్థితి ఏర్పడింది. స్వామి దర్శనమే కాకుండా తిరుమల కొండపై వసతి దొరకక కూడా భక్తుల ఇబ్బందులు పడుతున్నారు. తిరుమలలో 7500 గదులు నాలుగు పీఏసీ సెంటర్లు భక్తులకు అందుబాటులో ఉండగా కొండపై ఉన్న రద్దీకి ఇవి ఏమాత్రం సరిపోని పరిస్థితి నెలకొంది. దీంతో ఒకవైపు వర్షం కురుస్తుండటంతో భక్తులకు ఇబ్బందులు తప్పని పరిస్థితి నెలకొంది. తిరుమల శ్రీవారి ఆలయ ముందు, మాడవీధుల నిండా భక్తులు ఉండిపోగా శ్రీవాణి భక్తులకు కూడా ఇబ్బందులు తప్పని పరిస్థితి ఏర్పడింది. కౌంటర్ వద్ద వసతులు లేకపోవడంతో అవస్థలు పడ్డ భక్తులు తెల్లవారు జామున శ్రీవాణి కౌంటర్ వద్ద టిక్కెట్లు దొరక్క ఆందోళనకు దిగిన పరిస్థితి ఏర్పడింది. తిరుమలలోని శ్రీవాణి కౌంటర్స్ లో ఆఫ్ లైన్ 800 టికెట్లను జారీ చేస్తున్న టీటీడీ నిర్దేశించిన సమయంలో టికెట్లు జారీ చేయకపోవడంతో భక్తుల్లో గందరగోళానికి కారణమైంది.

## పేద మహిళలకు డబ్బు ఆశ చూపించి డీల్

■ 20 ఏళ్ల నుంచి ఇదే దందా.. వెలుగులోకి సంచలన విషయాలు..



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ అక్రమ సరోగసి సెంటర్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేట్ బషీరాబాద్ పోలీసుల దర్యాప్తులో సృష్టిని మించిన అక్రమాలు బయటపడ్డాయి. హైదరాబాద్‌లోని పలు ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలు పెట్టుకున్న నిందితురాలు నర్రెద్దుల లక్ష్మిరెడ్డి.. మేడ్చల్‌లోని చింతల్‌లో ఏకంగా కమర్షియల్ సరోగసి దుకాణమే తెరిచేసేసింది. పలు ఆస్పత్రులకు లక్ష్మిరెడ్డి.. ఆమె కుమారుడు ఏజెంట్లుగా వ్యవహరిస్తూ.. 20 ఏళ్లుగా సరోగసి దందా కొనసాగిస్తున్నట్లు పోలీసులు తేల్చారు. ప్రధానంగా.. మాదాపూర్, అమీర్‌పేట్, RTC క్రాస్ రోడ్‌లోని హెగ్డే, శ్రీఫెర్టిలిటీ, అను, అమూల్య, ఇవా IVF, ఫెర్టీ కేర్ సెంటర్లకు లక్ష్మిరెడ్డి.. ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డి ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గతంలో ఎగ్ డోనర్‌గా ఉన్న లక్ష్మిరెడ్డి.. పదిసార్లకు పైగా ఎగ్ డొనేట్ చేయడంతోపాటు.. రెండుసార్లు సరోగెంట్‌గానూ ఉన్నట్లు తేలింది. పేద మహిళలకు డబ్బు ఆశ చూపించి.. సరోగసికి ఒప్పిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నర్రెద్దుల లక్ష్మిరెడ్డి వ్యవహారంపై పేట్ బషీరాబాద్ పోలీసులు సుమోటోగా FIR నమోదు చేశారు. BNS యాక్ట్‌లోని సెక్షన్ల కింద రెండు కేసులు.. సరోగసీ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేశారు. FIRలో కీలక విషయాలు ప్రస్తావించారు. ఆరు ఫెర్టిలిటీ సెంటర్లకు పేట్ బషీరాబాద్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఆయా ఫెర్టిలిటీ సెంటర్లతో నిందితురాలు లక్ష్మిరెడ్డికి ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే.. 8మందిని అరెస్ట్ చేసిన పోలీసులు.. మరికొంతమందిని అరెస్ట్ చేసే అవకాశం ఉంది. మరోవైపు.. లక్ష్మిరెడ్డి ఇంట్లో లభ్యమైన డైరీతోపాటు.. కేస్ షీట్ల ఆధారంగా ఆయా ఆస్పత్రుల రికార్డులను వైద్య శాఖ అధికారులు పరిశీలించనున్నారు.

# బలపడుతున్న "గో. బ్యాక్" మార్వాడి ఉద్యమం

- పరాయి పాలనను కాదనుకొనే కదా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంది.
- ఇప్పుడు పరాయి రాష్ట్ర వాడు మన సంపదను దోచుకుంటే ఎందుకు ఊరుకోవాలి..!?
- మార్వాడీ గో బ్యాక్ అనగానే వెళ్లిపోరు...
- మనం ఏ చిన్న వస్తువు కొన్నా చేయితో రాసి ఇచ్చింది కాకుండా కంప్యూటరైజ్డ్ బిల్ అడగండి...
- వారికి జీఎస్టీ ఉండదు కాబట్టి ఇవ్వరు...
- బిల్ ఇవ్వకుంటే ఎం చేయాలో మనకు తెలుసు కదా...
- మూట ముల్లే సర్దుకుని వారే వెళ్ళిపోతారు...
- మలిదశ తెలంగాణ ఉద్యమం మాదిరిగా ముదురుతున్న గో బ్యాక్ మార్వాడి ఉద్యమం...
- సీనియర్ జర్నలిస్ట్ సంకసర్ల సువర్ణ





**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రం అంటేనే ప్రత్యేకమైన విలక్షణమైన రాష్ట్రం ఇక్కడి సంస్కృతి సాంప్రదాయాలు అన్ని రాష్ట్రాల కంటే భిన్నంగా ఉంటుంది. ప్రేమిస్తే ప్రాణమిచ్చే గుణం తెలంగాణ ప్రజలది. తిరగబడితే చంపి బొంద పెట్టే శౌర్యం ఇక్కడి ప్రజల నర నరాల లో పారుతున్న నెత్తురు గుణం... తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో తమ ప్రాణాలకు తెగించి రాష్ట్రాన్ని సాధించుకున్నారు కానీ ఎవరి ప్రాణాలు తీయలేదు.. అలా సొంత రాష్ట్రంలో ప్రవేట్ పరంగా 75% ఇక్కడ యువతకు ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని 90 శాతం విద్య ఉద్యోగాల్లో ప్రథమ స్థానంలో ఉంచాలని స్వరాష్ట్రాన్ని సాధించుకున్నం.. స్వరాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత పది సంవత్సరాలు కేసీఆర్ పాలనలో ప్రజలు దొరపెత్తనాన్ని కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారు. ఆనాడు మార్వాడీలు వారి ప్రాబల్యం ఎక్కువగా ఉన్న అంతగా ప్రాచుర్యానికి ప్రజల్లోకి వీళ్ళ ఉనికి కనిపించకుండా పోయింది. అయినా ఎన్నోసార్లు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి ఆనాడు మార్వాడి గో బ్యాక్ అనే ఉద్యమాన్ని కూడా తీసుకెళ్లారు. కానీ మూడవసారి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత మార్వాడీల అహంకార పూరిత స్వభావం తెలంగాణ ప్రజలపై దాడి చేసేందుకు కూడా వెనకాడని విధంగా ముండా మార్కెట్లో జరిగిన దళిత యువకుడిని చేయి చేసుకున్న విషయం ఇప్పుడు సర్వత్ర తెలంగాణలో అల్లకల్లోలం రేపుతోంది. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రంలోనే కాదు భారతదేశంలో ఏ పౌరుడైన భారతీయుడు అనబడ్డవాడు ఎక్కడైనా బ్రతకడానికి అవకాశం ఉంటుంది. ఇది ఎవరు కాదనరు. రాజ్యాంగానికి ఎవరు అతీతులు కాదు. ప్రజలందరూ సమాన హక్కు సమాన స్వేచ్ఛ స్వాతంత్రం రాజ్యాంగం కల్పించింది. గో బ్యాక్ మార్వాడి అని అనగానే బుద్ధి జీవులు కొంతమంది ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా ఎవరైనా బ్రతుకొచ్చు తెలంగాణలో ఉండకూడదా అని సంకలు గుద్దుకుంటున్న బిజెపి పార్టీ పూర్తిగా తమ పెత్తనాన్ని ఉత్తరాది నుంచి దక్షిణాది రాష్ట్రాల మీదకు బలవంతంగా రుద్దుతూ వస్తోంది. అందులో భాగంగా గో బ్యాక్ మార్వాడి ఉద్యమం మొదలైన దగ్గర నుంచి మార్వాడీలపై గొంతెత్తిన తెలంగాణ గలం గోరేటి రమేష్ కళాకారుడిని అరెస్టు చేసిన ఎస్ఓటి పోలీసులు తిరిగి విడుదల చేయడం జరిగింది. అలాగే మరొక ఉద్యమ నాయకుడు తెలంగాణ శ్యామ్ ను బెదిరిస్తూ ఆడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. ఇంకొక ముందడుగు వేస్తూ పిడమర్తి రవి తన కంఠాన్ని బాగానే వినిపిస్తున్నాడు. అన్నింటికి భిన్నంగా ఇవ్వాలా తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ బంద్ కూడా పిలుపునియ్యడం జరిగింది. అంటే తెలంగాణ రాష్ట్రంలో మత చాందసవాదులుగా మారిపోతున్న కొంతమంది పార్టీ పెద్దలు పనిగట్టుకుని హైదరాబాదులో మార్వాడీలు వ్యాపారం చేసుకోవద్ద అంటూ కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ ఏకంగా నయీమ్ మటన్ షాప్ అని పెట్టుకుంటాడు కటిక వాడు కదా మటన్ కొట్టేది మరి వాని కడుపు కొట్టడం లేదా అని మొసలి కన్నీరు కారుస్తూ స్టేట్మెంట్ మీడియాలో ఇవ్వడం జరిగింది. దీనిపై మార్వాడీల చరిత్ర అసలు తెలియని బండి సంజయ్ కేవలం యువతను మతం పేరుతో పార్టీ పేరుతో ఉసిగొల్పడమే ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేసుకొని పార్టీలో తనదైన ముద్రలు వేసుకున్నాడు గాని తెలంగాణ ప్రజల మనసుల్లో ముద్రను వేసుకోలేకపోయాడు. బిజెపి పార్టీలోనే ఈటల రాజేందర్ బండి సంజయ్ వీరి మధ్య ఎడమకం పెద ముఖం గానే సంబంధాలు కొనసాగుతున్నాయి.



**కడారి శ్రీనివాస్**
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

**గో మార్వాడి ఉద్యమం ఎందుకు అనే విషయాన్ని ఒక్కసారి పరిశీలిస్తే...**
**ప్రజాస్వామ్యం భారతదేశంలో సమానత్వం అందరికీ జీవించే హక్కు అని సూక్తులు చెప్పే మేధావులకు ఒకటే సూటి ప్రశ్న... తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే భిన్నమైన స్వభావం కలిగిన రాష్ట్రం... ఇక్కడి సంస్కృతి సాంప్రదాయాలు అలవాట్లు భాష యాస కళ సంగీతం సాహిత్యం అన్నిట్లోనూ తనదైన ప్రత్యేకమైన ముద్రలు వేసుకుంది తెలంగాణ రాష్ట్రం... తెలంగాణ అంటే ఇది ఒక ఆత్మ గౌరవంతో నిండుకున్న ప్రజలు ఇక్కడ ఉద్యమానికి తెరతీసి స్వరాష్ట్ర సాధనలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయి స్వరాష్ట్రాన్ని దక్కించుకొని ఇవ్వాలా స్వతంత్ర రాష్ట్రంగా అభివృద్ధి చెందుతోంది. అలాంటి తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీలు బ్రతకడానికి ఉత్తరాది నుంచి ఇక్కడికి వచ్చి ప్రతి వ్యాపారంలో వాళ్ళ హస్తాన్ని చూపిస్తూ వారికి వారే పెట్టుబడిదారీ వ్యవస్థగా మారిపోయి ఇవాళ తెలంగాణ ప్రజలను కాలికింద చెప్పల చూస్తున్నారు. ప్రతి గల్లీలో వాళ్ళ షాప్ ఉంటుంది ప్రతి పల్లెల్లో మార్వాడి దుకాణం తెలుసుకునే ఉంటుంది.. మార్వాడి అంటేనే పైసకు పది ముళ్ళు వేసి పదింతలుగా ప్రజల సొమ్మును కాల్ చేసేవాడే మార్వాడి... వాస్తవానికి వ్యాపారం చేసుకుంటూ బ్రతుకుతున్న వారు తెలంగాణ ప్రజలు అలాంటి వారి దగ్గర బిజినెస్సు చేసుకోకుండా వారికి వ్యాపారంలో చేయూతను అందించకూడదు అప్పుడు వాళ్లే వెళ్లిపోతారు అనే వాళ్ళు కూడా తెలంగాణ మేధావుల్లో లేకపోరు... అలాంటివారు ఒకటే అర్థం చేసుకోవాలి. మన ఇంటి పక్కన కొచ్చి మన దుకాణం పక్కన పెట్టి పాల వ్యాపారం దగ్గర నుంచి పసిడి వ్యాపారం వరకు వాళ్లు మనలో ఒకరిగా కలిసిపోయి మన మీద పెత్తనం చేస్తే ఎందుకు ఊరుకోవాలి..!? అసలు అలాంటి వారిని మన ఇంటి పక్కన ఎందుకు ఉండనివ్వాలి? అలాంటి వారి కోసమా తెలంగాణ రాష్ట్రం సాధించుకుంది? అన్న ప్రశ్నలు ప్రతి యువతలో మెదులుతున్నాయి! రాష్ట్రం సాధించుకుంది తెలంగాణ ప్రజల కోసమే కానీ ఉత్తరాది రాష్ట్రం వాడు ఇంకెవడో వచ్చి ఇక్కడ ఆర్థికంగా బలపడి పెత్తనం తెలంగాణ ప్రజల మీద చలాయిస్తాడు అని అనుకుంటే కచ్చితంగా మహాకవి కాలోజీ చెప్పినట్టు బయటివాడైతే తన్ని తరిమికొట్టు ఇంటి వాడైతే బొంద తీసి పెట్టు అన్న మాట అక్షరాల నిజం చేసే విధంగా తెలంగాణ ప్రజలు సమాయత్తమవుతున్నారు... మన ఇంటి పక్కనే ఉంటూ మన భాషను మన యాసను మన సాంప్రదాయాన్ని లెక్కచేయకుండా కేవలం వారి ఆచార సాంప్రదాయాలను మన పైన రుద్దుతూ దానికి హిందూ మతం అనే పేరు పెట్టి బిజెపి కేంద్ర పార్టీగా అధికారం దక్కించుకున్న అలాంటి పార్టీతో సంబంధాలను ఏర్పాటు చేసుకొని జీవన విధానంలో మార్పును తెచ్చుకుంటూ ప్రజల ఆర్థిక స్థితిగతులపై దెబ్బ కొడుతున్నారు. బుద్ధిలేని కొంతమంది మేధావులు ప్రజాస్వామ్యం భారతదేశ అని మాట్లాడేవాళ్లు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కూడా ఆరోజు పోరాటంలో నిలబడిన వాళ్లే కానీ ఎందుకు మార్వాడీలపై ఇంత ప్రేమను వలకబోస్తున్నారు అనే విషయం బహిర్గతంగా చర్చకు రావాలి! ఇప్పటికే తెలంగాణ ఉమ్మడి 10 జిల్లాల్లో గో మార్వాడి ఉద్యమం తారాస్థాయికి చేరే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. "అయ్యో నీవా నువ్వు అమ్మోనివా... తెలంగాణ వాడికి నువ్వు పాలోనివా ఓరోరి మార్వాడి..!?" అంటూ అనేక పాటలు కూడా బయటికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కళాకారుల గొంతు లేస్తే ప్రభుత్వాలు కూలిపోవాల్సిందే. ఇంత ఉద్యమం సోషల్ మీడియా వేదికగా జరుగుతూ ఇవాళ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుంది అనే ప్రశ్న అనేక సవాళ్లను రేకెత్తిస్తోంది..**

**తెలంగాణ రాష్ట్రంలో భాగ్యనగరంలో పెట్టుబడి దాని వ్యవస్థగా మారిపోయిన మార్వాడీల తొత్తులుగా రాజకీయ పార్టీలు మారిపోయాయి అన్న సందేహం కూడా ఉత్పన్నమవుతుంది?**

నూటికి నూరుపాళ్ళు నిజమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితికి మార్వాడీలు పెట్టుబడిదారీ వ్యవస్థగా మారిపోయిన వాళ్లు తెలంగాణ సంపదను దోచుకొని పెద్దవాళ్లుగా చలామణి వుతున్న కొంతమంది బడ వ్యాపారులు టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఉన్న వారికి కొంత ఆర్థిక సహాయం చేయలేదా? వారి మోచేతి నీళ్లు తాగలేదా? ఇక బిజెపి పార్టీ నేడు వాళ్ళ ఓటు బ్యాంకును కాల్ చేయడానికి కేవలం తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షల మంది కంటే ఎక్కువ లేని ఈ మార్వాడి జనాభాకు ఎందుకు రాజకీయ పార్టీలు ఊపిరి పోస్తున్నాయి అనేది అర్థం కాని ప్రశ్న? తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతేతలుగా ఉన్న వాళ్లు బ్రతకడానికి వస్తే ప్రాణం పెట్టి పక్కనే చోటు కల్పించే స్వభావం తెలంగాణ ప్రజలది.. అలాంటి తెలంగాణ ప్రజలపై జులూమ్ చెలాయిస్తాము అంటే సహించేది లేనేలేదు.

**నిజాం కాలం నాడు మార్వాడి ఎందుకు తెలంగాణ రాష్ట్రంలో అడుగు పెట్టాడు..!? తెలంగాణ రాష్ట్రంలో నిజాం ప్రభుత్వం పరిపాలిస్తున్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారాలను ఏర్పరచుకోవడానికి తెలంగాణ ప్రజలను వ్యాపారస్తులుగా చూడలేని దుర్బుద్ధి గల నిజాం ప్రభుత్వం మార్వాడీలను ఇక్కడికి వలస వచ్చేలా చేసింది. ఇక్కడ చొరబడ్డ మార్వాడీలు ఉత్తరాది సంస్కృతి సాంప్రదాయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకొని తెలంగాణ ప్రజల జీవన విధానంలో చొరబడి ఆర్థికంగా బలపడి ఇక్కడి నుంచే ఆధార్ రేషన్ ఓటర్ స్థానిక నివాస పత్రాలు అన్నింటినీ ఏర్పాటు చేసుకొని మనకు తెలియకుండానే మన రక్తంలో విషాన్ని నింపి పోశారు. నిజాం ప్రభుత్వం తెలంగాణ ప్రజలు వ్యాపారం చేసుకుంటే నచ్చని నిరంకుశ వాది కాబట్టే తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీలు అడుగుపెట్టే అవకాశం కలిగింది. ఆనాటి నుంచి ఈనాటి వరకు కాలాలు మారిన నాయకులు మారిన పరిపాలకులు మారిన రాష్ట్రం సాధించుకున్న ఇంకా మార్వాడీల పెత్తనం తెలంగాణ రాష్ట్రంలో పెట్రేగిపోతోంది.. దీన్ని ఇలాగే కొనసాగిస్తూ మన మద్దతును తెలియజేద్దామా...?**

గోమార్వాడి నినాదాన్ని ప్రతి తెలంగాణ వాది ఎత్తి పట్టుకొని మరో తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టేలా ఉద్యమాన్ని పదును పెడదామా? తెలంగాణ ప్రజలు ఒక్కసారి ఉద్యమాన్ని చేపడితే ప్రాంతే తరుడుగా ఉత్తరాది వాడు ఇక్కడికి వచ్చి వాడి భాషను వాడి సంస్కృతిని వాడి సాంప్రదాయాల్ని మనపై రుద్దడమే కాకుండా మనపైనే పెత్తనం జలుబు చెలాయిస్తే ఎలా ఊరుకుంటుంది తెలంగాణ రక్తం... నిజామున్ని నీ గోరీ కడతాం కొడుకు నైజాం కూడా అని పాట ద్వారా నినదించిన ఈ నేల మట్టి నేడు ఓరోరి మార్వాడి నువ్వు తెలంగాణ సొమ్మును దోచుకునే వాడివి అంటూ కళాకారులతో పాటు ఉద్యమకారులు తెలంగాణ వాదులు తెలంగాణ శ్రేయోభి కోరుకునేవారు సబండ వర్గం ఏకం కావాలి గోమార్వాడి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలి. ఇది మన ఆత్మ గౌరవానికి ప్రతీక... మన మీద కాదు కదా దాడి జరిగింది ఎవరి మీద అని కొనుక్కుని నిద్ర తీస్తే రేపు నీ ఇంటి మీదనే ఆ దాడి జరగబోతుంది తస్మాత్ జాగ్రత్త జాగో తెలంగాణ జై తెలంగాణ...

## ప్రశ్నించే హక్కుందా..?

కనీసం 500 నుంచి 1000 మంది పాక్ సైనికులు మృతి చెంది ఉంటారు. రాహుల్ గాంధీఆధారాల రాజకీయాలు పరాయి దేశంలో ఇలా ఉంటే.. భారత్‌లో దీనిపై రాజకీయంగా చర్చ జరుగుతోంది. భారత బలగాలు 2016లో సర్జికల్ స్ట్రైక్స్, 2019లో బాలాకోట్ వైమానిక దాడులు నిర్వహిస్తే.. లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాత్రం రుజువులు కావాలని డిమాండ్ చేస్తారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే కాదు, భారత ఆర్మీపై అనుమానం వ్యక్తం చేశాడు. ఓ వైపు పాక్ తమ తప్పులేదని చెప్పే ప్రయత్నం చేస్తున్న సమయంలో రాహుల్ గాంధీ భారత్‌లో పాక్ గొంతుకగా నిలుస్తున్నారు. ఈ శౌర్య పతకాలను పాకిస్తాన్ తమ సైనికులకు ఇవ్వడం ద్వారా ఆపరేషన్ సింధూర్‌లో భారీగా నష్టపోయామని ఒప్పుకుంటున్నట్లే లెక్క. అయితే వీటికి కూడా రాహుల్ గాంధీ రుజువులు సాక్ష్యాలు అడుగుతారా అనే ప్రశ్న ఉత్పన్నమౌతోంది. చనిపోయిన పాక్ సైనికుల జాబితా, వారు ఎలా మృతి చెందారో పాకిస్తాన్‌ను రాహుల్ గాంధీ రుజువులు అడుగగలరా.. లేక గతంలోలా మళ్లీ భారత ఆర్మీపై అనుమానం వ్యక్తం చేస్తారా..? ఎందుకంటే ఈసారి ఆధారాలు ఢిల్లీ నుంచి రాలేదు, ఇస్లామాబాద్ నుంచి వచ్చాయి. పాకిస్తానే ఒప్పుకున్న దాని ప్రకారం.. ఆపరేషన్ సిందూర్‌లో అది ఒప్పుకోలేని దానికంటే ఎక్కువ మంది సైనికులను కోల్పోయింది. ఇది కేవలం ఒక గణాంకం మాత్రమే కాదు, ఒక మలుపు. దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన పాకిస్తాన్ ఇప్పుడు దాని మూల్యం చెల్లించింది. భారతదేశానికి ఇది సైనికపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా ఒక లెక్క తేలిన సందర్భం. ఒకవేళ రాహుల్ గాంధీ పాకిస్తాన్ సంఖ్యలను ప్రశ్నించలేకపోతే, భారత విజయాలను ప్రశ్నించడానికి ఆయనకు ఏమాత్రం నైతిక హక్కు లేదు. పాకిస్తాన్ శౌర్య పతకాల జాబితా ఏం నిర్ధారిస్తోందంటే.. భారత్ చివరికి తన పొరుగు దేశంపై దశాబ్దాల ఉగ్రవాదానికి మూల్యం కట్టించింది. ఇది ఒక ఆపరేషన్ గురించి మాత్రమే కాదు. ముంబైలో జరిగిన 26/11 దాడులకు, 2001 పార్లమెంట్ దాడికి, యూపీఏ హయాంలో నిర్ణయాత్మక చర్యలకు బదులుగా కేవలం సంఖ్యాపరంగా మాత్రమే జారీ అయిన లెక్కలేనన్ని దాడులకు ఇది న్యాయం చేసింది. ఇది కూడా ఒకే పోరాటంలో పాకిస్తాన్ ఒప్పుకున్న అత్యధిక మరణాల సంఖ్య. 1999 కార్గిల్ యుద్ధం తర్వాత పాకిస్తాన్ 453 మరణాలను ఒప్పుకోగా, భారత్ ఆ సంఖ్య 4,000కు దగ్గరగా ఉంటుందని అంచనా వేసింది. అదే లాజిక్ ప్రకారం, ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్ ఇప్పుడు ఇచ్చిన 138 పతకాలు 5001,000 మంది వాస్తవ మరణాలను సూచిస్తున్నాయి. కేవలం 36 గంటల చర్యలో భారత బలగాలు అంతటి నష్టాన్ని కలిగించాయి. వేర్పాటువాదులు, మెతక వైఖరి, యూపీఏ వారసత్వం కశ్మీర్‌లో దశాబ్దాలుగా హింసను ప్రేరేపించిన వేర్పాటువాది సయ్యద్ అలీ షా గిలానీకి మరణానంతరం పాకిస్తాన్ తమ దేశ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించిన సమయంలోనే ఈ శౌర్య పతకాల జాబితాను ప్రకటించింది. యూపీఏ హయాంలో గిలానీ ముప్పుతిప్పలు పెట్టాడు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వాలు వేర్పాటువాదాన్ని అణచివేయడానికి బదులుగా ఆ నాయకులను ఎలా నెత్తిన పెట్టుకున్నాయో గుర్తుచేస్తుంది. కానీ మోదీ ప్రభుత్వం అలా కాదు. వేర్పాటు వాదులను, హింసను ప్రోత్సహిస్తూ పాక్‌కు మద్దతుగా నిలిచేవారిపట్ల కఠిన వైఖరితో వ్యవహరిస్తోంది. సరిహద్దుకు అవతల నుంచి ఏ చిన్న సాహసం చేసినా.. భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనే విషయాన్ని పాకిస్తాన్‌కు తెలియజెప్పింది. పాకిస్తాన్ కూడా తెలుసుకుంది. 26/11కి, ఆ తర్వాత జరిగిన దాడులకు న్యాయం 26/11 బాధితులకు ఆపరేషన్ సిందూర్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న జవాబు. అయినప్పటికీ, యూపీఏ పాలనలో కేవలం దౌత్యపరమైన లేఖలు, అంతర్జాతీయ విజ్ఞప్తులతోనే తన ప్రతిస్పందనను సరిపెట్టింది. పదిహేడు సంవత్సరాల తర్వాత, పాకిస్తాన్ సైన్యం స్వయంగా మూల్యం చెల్లించుకుంది. ఇది కేవలం సైనిక ప్రతీకారం కాదు; ఇది వ్యూహాత్మక న్యాయం. పాకిస్తాన్ ప్రోత్సహించే ఉగ్రవాదంపై కచ్చితమైన సమాధానం ఉంటుందని తెలియజేసే ఒక స్పష్టమైన సందేశం. వాజ్‌పేయీ హయాంలో కార్గిల్ నుంచి మోడీ హయాంలో ఆపరేషన్ సిందూర్ వరకు.. బలమైన ప్రభుత్వాలు నాయకత్వం వహించినప్పుడు భారతదేశం స్థిరమైన సంకల్పాన్ని చూపించింది. కార్గిల్‌లో, పాకిస్తాన్ తమ సైనికుల సమాధుల కింద తన ఖండనలను పాతిపెట్టింది. ఆపరేషన్ సిందూర్‌లోనూ చరిత్ర పునరావృతమైంది. పాకిస్తాన్ మరోసారి పరోక్షంగా ఒప్పుకోక తప్పలేదు. అయితే, మధ్యలో ఏం జరిగింది? యూపీఏ దశాబ్ద కాలం పాలనలో, ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, పూణేలలో వరుస ఉగ్రదాడులు జరిగాయి. ప్రతిసారీ, ప్రతిస్పందన దౌత్యపరమైన చర్చలతోనే సరిపెట్టింది. నిస్సహాయ వైఖరికి మాత్రమే పరిమితమైంది. మన శత్రువు ఎప్పుడూ మూల్యం చెల్లించలేదు. మోడీ నేతృత్వంలోని భారత్ దాయాది దేశానికి గట్టిగా బుద్ధి చెప్తోంది. పాకిస్తాన్ ఈ పరిణామాలను ఎప్పటికీ మర్చిపోకుండా చేస్తోంది. చివరికి పాకిస్తాన్ మూల్యం చెల్లించింది కార్గిల్‌లో 453 మంది పాక్ సైనికులు మరణించారని ఆ దేశం ఒప్పుకుంది. వాస్తవానికి ఆ సంఖ్య దాదాపుగా పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా భారీగా నష్టం వాటిల్లిందని పాక్ పరోక్షంగా ఒప్పుకుంది. 138 మంది సైనికులకు శౌర్య పతకాలు అందించిందంటే వాస్తవానికి 500 నుంచి 1000 మంది సైనికులు మరణించి ఉంటారనేది సుస్పష్టం. గత రెండు దశాబ్దాలలో పాకిస్తాన్ ఎదుర్కొన్న అత్యంత భారీ నష్టం ఇదే. ఇక ఈ ఆధారాలు రాహుల్ గాంధీకి సరిపోతాయా.? లేక ఎంత మంది మృతి చెందారో పాకిస్తాన్ నుంచి లెక్కలు తెప్పించుకునే సాహసం చేస్తారా..? లేదా ఎప్పటిలాగే, భారతదేశ శత్రువుల చేతిని బలపరిచేలా ఆయన సందేహాలను తన సొంత ప్రభుత్వం కోసమే రిజర్వ్ చేసుకుంటారా? ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక విజయం మాత్రమే కాదు; ఇది ఒక సిద్ధాంతంతో కూడిన మలుపు. నిర్ణయాత్మక నాయకత్వం కింద, భారత్ ప్రతి ఉగ్రవాద చర్యకు మూల్యం వసూలు చేస్తుందని ఇది గుర్తు చేస్తుంది. ఆధారాలు పాకిస్తాన్‌ను కూడా అడగాలి, లేదా తన సందేహాలు నిజం కోసం కాదని, కేవలం రాజకీయాల కోసమేనని ఒప్పుకోవాలి. ఎందుకంటే పాకిస్తానే తన నష్టాల స్థాయిని ఒప్పుకుంటే, ఇక చర్చ ముగిసినట్టే. వారిని ఆయన ప్రశ్నించలేకపోతే, భారత విజయాలను ప్రశ్నించడానికి ఆయనకు ఏ మాత్రం నైతిక హక్కు లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# విద్యతో పాటు జాతీయ భావం పెంపొందించడం అభినందనీయం

**జయభేరి, చర్ల, ఆగస్ట్ 17 :**



వనవాసీ కళ్యాణ పరిషత్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కొమరం భీం విద్యార్థి నిలయం విద్యార్థులకు విద్యతో పాటు దేశభక్తి, జాతీయ భావం పెంపొందించడం అభినందనీయమని ఖమ్మం కెనడా బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ కుర్సం ఎర్రయ్య అన్నారు. చర్ల మండలానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి సోయం భద్రయ్య జ్ఞాపకార్థం ఆయన మనుమడు కుర్సం రవితేజ, మనవరాలు కుర్సం లిఖితలు కొమరం భీం విద్యార్థి నిలయంకు రూ. 5 వేల నగదును వితరణగా అందచేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దాతల తండ్రి, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కుర్సం ఎర్రయ్య మాట్లాడారు. ఆదివాసీ బిడ్డల అభ్యున్నతికి వసతిగృహం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మారుమూల అటవీప్రాంత గ్రామాలకు చెందిన ఆదివాసీ విద్యార్థులను నిలయంలో వసతి కల్పించి వారిని మెరుపు తీగలుగా తీర్చిదిద్దడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థుల క్రమశిక్షణ, సంస్కృత శ్లోకాలు పాడుతున్న తీరు అబ్బురపరుస్తోందని వెల్లడించారు.

విద్యార్థుల అభ్యున్నతికి నిలయ కమిటీ చేస్తున్న కృషి మరువలేనిదని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు ఇక్కడి పిల్లలను తమ సొంత వారిగా చూడటం సంతోషకరమని అన్నారు. విద్యార్థులు సైతం తమకు అందివచ్చిన అవకాశం సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదివి తల్లిదండ్రులతో పాటు నిలయానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. మానవుడు అనుకుంటే సాదించలేనిదంటూ ఏమి ఉండదని, పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఏ రిటైర్డ్ అసిస్టెంట్ మానిటరింగ్ అదికారి, భద్రయ్య కుటుంబ సభ్యులు తెల్లం రమణయ్య, వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

- తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

**జయభేరి, మార్కుక్, ఆగస్ట్ 17 :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది. పాములపర్తి గ్రామానికి చెందిన లెంకలి సత్తమ్మకు 13500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి భర్త నర్సింలుకు అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన రావికంటి చంద్రశేఖర్



**జయభేరి, గజ్వేల్, ఆగస్ట్ 17 :**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ ఆదివారం మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి హరీష్‌రావును మర్యాదపూర్వ కలిసి మా కుమారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని ఇందుకు వారు సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా హాజరవుతానని తెలిపారని అన్నారు.



## పెరిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**జయభేరి, వెంకటాపురం, ఆగస్టు 17 :**

పెరిక సంఘం మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన చిట్టెం రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పెరిక సంఘం నాయకులు సమావేశం నిర్వహించి మండల అధ్యక్షుడిగా చిట్టెం రవికుమార్ ను కార్యదర్శిగా పల్నాటి ప్రకాష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం బలోపేతానికి కృషి చేస్తామని, సమస్యలపై నిత్యం పోరాడుతామని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్

**జయభేరి, హైదరాబాద్ :**



తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీల అమలును ప్రారంభించాలని కోరుతూ... పార్లమెంటు సభ్యులు (నాగర్ కర్నూల్) డా. మల్లు రవిని జూబ్లీహిల్స్ వారి నివాసంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గత 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని, 6 గ్యారెంటీ హామీలలో హామీ వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, కమిటీని ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు జారీ చేయాలి, సంక్షేమ పథకాలలో,



ఇందిరమ్మ ఇండ్లలో రాజీవ్ యువ వికాసంలలో 20% కోటా ఉద్యమకారులకు కేటాయించాలి, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి 10 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలి, సాంస్కృతిక విభాగంలో వెయ్యి ఉద్యోగాలు కల్పిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికలలో ఉద్యమకారులకి ప్రాధాన్యత ఇవ్వాలని కోరడంతో ఎంపీ వెంటనే స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడతానని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు తాడూరి గగన్ కుమార్, జానకి రెడ్డి, అనంతలక్ష్మి, జగన్ యాదవ్, ఇంద్ర కుమార్, చంద్రశేఖర్, పసుల రాజు శివకుమార్ నేత, నరసింహ, గౌస్, సిహెచ్ నర్సింగ్ రావు, వెంకటేష్, విష్ణువర్ధన్ రెడ్డి, మాణిక్యం, సురేందర్, జగన్, నరసింహ రజక, రాజు, సోమయ్య, సుధాకర్, ఆంజనేయులు, ముస్తఫా, రమేష్, వెంకటేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

## పేద కుటుంబంను ఆదుకున్న Rk సేవా ఫౌండేషన్



**జయభేరి, దేవరకొండ :**

జక్కుల లింగం మెకానిక్ షెడ్ లో చిన్నతనం నుండి పని చేసిన హుస్సేన్ చిన్ననాటి నుండి కడుపేదరికం లో ఉండి నేటితో ఒక దాంపత్యం జీవితంలో అడుగు పెడుతున్న శుభసందర్భంగా పెళ్లికానుకగా తనవంతు సహాయంగా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ, జక్కుల లింగం, కరాటే మాస్టర్ చిత్తనూరి శ్రీనివాస్, అన్వార్, మాకబల్, గుండాల వెంకట్, డ్యాన్స్ మాస్టర్ జగన్ ఆకాష్ పెళ్ళి విందుకు అవసరం అయినా బియ్యం మరియు కిరాణం అందించడం జరిగింది. ఈ సందర్భంగా పెళ్ళికొడుకు హుస్సేన్ RK సేవా ఫౌండేషన్ వారికీ కృతజ్ఞతలు తెలియజేసినారు.

## అంగరంగ వైభవంగా బోనాల పండుగ



**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 17 :**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని పలుకుల మైసమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పలుగుల నర్సింగరావు, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, పాల సంఘం చైర్మన్ పలుగుల భూపాల్, మాజీ చైర్మన్ పలుగుల మల్లేష్, వెంకటేశ్వర్లు మధు ప్రకాష్ రజిని కుమార్ అవినాష్ అవినాష్ మహేందర్ రమేష్ ప్రేమ్ చందర్ రాజేష్ గోనె రవి సంజీవ శ్రీనివాస్ గడీల పాండు ఆకుల శ్రీనివాస్ కొండ బాబు శేఖర్ దుడుక శ్రీరాములు బోర్ల రామచంద్రం కలకొండ వెంకటచారి శ్రీపతి మల్లేష్ చిన్నూరి దానయ్య గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రూ.కోటి 53లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

- సౌత్ స్వరూప్ నగర్ కాలనీ లో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**



ఉప్పల్ డివిజన్ లోని సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు. సౌత్ స్వరూప్ నగర్ కాలనీ లో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రజితపరమేశ్వర్ రెడ్డి రూ.కోటి 53లక్షల నిధులను మంజూరు చేయించారు. 96 లక్షలతో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ వరద సమస్య ముప్పు నుంచి తప్పించేందుకు కాలనీలో ని వరదను ఇరిగేషన్ నాలా వైపు పంపేందుకు కాలనీ లోని వరద సమస్య పరిష్కరించేందుకు అతిత్వరలోనే పనులు చేపటనున్నట్లుగా ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ రాజ్ కుమార్, సౌత్ స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, రమణయ్య, జాల శ్రీను ప్రతాప్ రెడ్డి, బకారం లక్ష్మణ్, లుకాస్, సల్ల ప్రభాకర్ రెడ్డి, దేవి రెడ్డి, బాసి రెడ్డి, నర్సీ రెడ్డి, తిరుమల్ రెడ్డి, నారాయణ రావు, హరీష్, నంగి శ్రీను, నరేష్, భాష, యాదగిరి, హరి, సత్తి రెడ్డి, రంగా రెడ్డి రామ్ రెడ్డి, మాధవరావు, జాల వెంకటేశ్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ ధర్మశాస్త్ర సేవ సమాజ్ వారి ఆధ్వర్యంలో బహుమతులు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక పాత రామాలయం వద్ద నిర్వహించిన ఉట్లు కొట్టే కార్యక్రమం కి విజేతలుగా నిలిచిన ధర్మ సేవకులకు శ్రీ ధర్మశాస్త్ర సేవా సమాజ్ సంస్థ తరపున వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మస్న మణిదీప్ నేత, చిలువేరు అజయ్ కుమార్, కర్నాటి మణిదీప్, అంజి మామ, జిల్లా వెంకటేష్, గంజి రాజేష్, సతీష్, ధర్మశాస్త్ర సేవా సమాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్



**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 17 :**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో పలు కుటుంబాలను మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకరి సెట్టయ్య, కోడూరి రాజు లకు ఇటీవల కాలు శస్త్ర చికిత్స కావడంతో వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు హరినాయక్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడిపల్లి రాజు, ధరావత్ బన్నీ, అశోక్, ప్రవీణ్, బానోతు భాస్కర్ నాయక్ ,జూకంటి శ్రీకాంత్ ,నూతన కంటి ఆంజనేయులు ,ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఫర్టిలైజర్ వాడకం తగ్గించి నాచురల్ వ్యవసాయం చెయ్యండి


- క్రిస్టల్ ఇన్స్పైరింగ్ గ్రోత్ కార్యాలయాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి
- రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న కిషన్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, ఆగస్ట్ 17 :**



ఎవరు ఎంత బెదిరించిన భారతీయులు బెదరరు, భారతీయుల సంక్షేమమే ప్రధాని మోదీకి ముఖ్యం అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం సింగాయిపల్లిలోని క్రిస్టల్ ఇన్స్పైరింగ్ గ్రోత్ కార్యాలయాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయుల సంక్షేమం కోసం మోదీ నిలబడి ఉన్నాడన్నారు. నీరు వృధా కాకుండా భూమిలోకి వెళ్లే విధంగా రైతులు ఎప్పుడు ఆలోచన చేయాలన్నారు. వర్షపు నీరు ఎక్కడికక్కడ అదిపి పడితేనే అభివృద్ధి సాధిస్తాం అని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రధానమంత్రి కాకముంది సుమారు 3 వేల కోట్లు ధాన్యం కొనుగోలు చేసేవారనీ, ఇప్పుడు సుమారు 26 వేల కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు పెడుతుం దని తెలిపారు. 13 వందల నుండి 26 వందలకు కేంద్రం ఏంఎస్పి పెంచిందని, డైరీ ప్రొడక్షన్ లో భారత్ మొదటి స్థానం లో ఉందన్నారు. 50 నుండి 60 శాతం వరకు ప్రజలు రైతాంగం పై ఆధారపడి ఉన్నారని, కచ్చితంగా ఆధునిక పద్ధతి ఉపయోగించాలని రైతులకు సూచించారు. ఎరువుల వాడకం తగ్గించాలని, నేచురల్ ఫార్మింగ్ పద్ధతిలో వ్యవసాయం చేయాల్సి ఉందని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు



**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 17 :**

తుర్కపల్లి మండలం ములకలపల్లి మాజీ ఎంపీటీసీ బద్దు నాయక్ కుమారుడి వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ సర్పంచులు హరినాయక్, శ్రీనివాస్ రెడ్డి ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి



## కర్నాటి వెంకటేశ్వర్లు GHM ఉద్యోగ విరమణ సన్మానం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ యందు ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన కర్నాటి వెంకటేశ్వర్లు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పెన్షనర్స్ సంఘం తరపున అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగునూరు లింగయ్య లు వారిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర్లు సేవలు కొనియాడినారు. ఇప్పటి నుండి తమ సేవలు పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ఉపయోగించాలని కోరినారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తప్పకుండ తమ కోరికను తీరుస్తాను మరియు తనవంతు భవన నిర్మాణ నిధికి రూపాయలు 15,116 అందజేస్తాని తెలిపినారి. ఈ కార్యక్రమములో డివిజన్ స్థాయి గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయమిత్రులు, పెన్షనర్ సంఘం మిత్రులు, కుటుంబ సభ్యులు పాలుగోని వారి సేవలను కొనియాడినారు.

## మాన్యం భూములపై మందకృష్ణ మాదిగకి విన్నపించుకొన్న దేవరకొండ దళితులు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ గ్రామ శివారులో సర్వే నం 346 బాల్వత ఇనాం మాన్యం దళితుల భూములు కబ్జా కు గురవుతున్నాయి. ఇట్టి భూములు నిజాం దొరలు దళితులకు బతుకు దేవురు కోసం ఇవ్వగా గత 70 సంవత్సరాలనుండి నుండి కస్తూలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ భూములు ఇప్పుడు కోట్లకు పడగెత్తగా వాటిపై దేవరకొండ అగ్రకులవర్గలా వారు, మాజీ సైనికులు ప్రజాప్రతినిధులు, అధికారుల అండ దండలతో కాబ్జలకు పాల్పడుతూ మా పొట్ట కొడుతున్నారు. ఈ విషయంపై కలెక్టర్ కి RDO MRO కి విన్నపించుకున్న కబ్జాదారుల ఆగడలకు అంతు లేకుండా పోతుంది. మాకు న్యాయం చేయాలనీ దళిత బిడ్డ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి విన్నపించడం జరిగింది.దళితుల పై ఈ అమానుషం సరికాదని ఈ విషయంపై కలెక్టర్ కి తో మాట్లాడి చేర్య తీసుకోనే విదంగా మాట్లాడతామనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో అంకూరి సుగుణయ్య, పొట్ట చంద్రమౌళి మాతంగి శ్రీను, AD సత్యం, ఎం రామస్వామి పొట్ట ఆనంద్ అంకూరి ప్రసాద్ అంకూరి శివ పొట్ట విజయ్ మాతంగి శేఖర్ మాతంగి పవన్ పొట్ట ప్రభు మాతంగి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంట్లలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**జయభేరి, కొండమల్లేపల్లి :**

శ్రీకృష్ణుని జన్మ దినాన్ని పునస్కరించుకొని శనివారం రాత్రి కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉట్లు కట్టి ఉపవాస దీక్షతో ఉన్నటువంటి చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో అలంకరించుకొని ఆలయ వద్ద స్తంభాలకు కట్టినటువంటి ఉట్టిని గురిగిని డబ్బు చప్పుళ్ల మధ్య చిన్నారులు వీణ కర్రలతో ఉట్లు కొట్టారు. అనంతరం వర్షాలు బాగా కురవాలని పాడిపంటలు పండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం లో యాదవ్ యువత ఆధ్వర్యంలో బచ్చనమోని జోగయ్య, కావట్టి వెంకటేష్, శవ్వ చిన్న మదర్, నల్ల గ్లాస్ సైదులు, బచ్చనమోని వెంకటయ్య, దాసరి శంకరయ్య, ముచ్చర్ల వెంకటేష్, జట్టమోని వెంకటేష్, శివ, శ్రీరాముల రామకృష్ణ, శివ, కళ్యాణ్, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల, సన్నాహక సభ



**జయభేరి, దేవరకొండ :**

నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల, సన్నాహక సభ, దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో, విహెచ్ పి ఎస్ చేయూత పెన్షన్ దారుల, సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిగా MRPS, VHPS, MSP, వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరై, మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగులకు రూ. 4000/, రూ. 6000/, చేయూత పెన్షన్ దారులకు రూ. 2000/ నుండి రూ. 4000/ ఇస్తామని నేటికీ 20 నెలలు గడుస్తున్న వికలాంగుల పెన్షన్ పెంచకపోవడం దారుణమని ఆయన అన్నారు, సెప్టెంబర్, 09న పెరేడ్ గ్రౌండ్, హైదరాబాద్ లో వికలాంగుల మరియు, చేయూత పెన్షన్ దారుల, మహా గర్జన సభ జరుగుతుంది. చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో MSP జాతీయ నాయకులు, జానకి రామయ్య చౌదరి, MRPS, రాష్ట్ర అధ్యక్షులు, గోవిందు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు వినాయక చవితి శాంతియుతంగా జరుపుకోవాలి

**జయభేరి, ఘట్కేసర్ :**




వినాయక చవితి పండుగ సందర్భంగా ఘట్కేసర్ CI బాలస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన (పీస్ కోమిటీ) సమావేశంలో పాల్గొన్న ఘట్కేసర్ సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు వినాయక చవితి శాంతియుతంగా జరుపుకోవాలని, వినాయక చవితి 9 రోజులు లేదా 11 రోజులు మాత్రమే ప్రతిష్ఠించాలని, మండపంలో భక్తులకి ఇబంది పెట్టడం, చేయకుడదని, కొందరు మండపంలో చెడు పనులు చేస్తారని అలాంటివి చేయకూడదని మన హిందూ సంప్రదాయం మనం కించ పరిచేయాలా మనం చేయకుండా ఉండలని, అదేవిధంగా నిమర్జనం సమయంలో భక్తి శ్రద్ధలతో నిమర్జనం చేయాలనీ కొందరూ బయట వ్యక్తులు వచ్చి గొడవ చేయడానికి ప్రయత్నం చేస్తారని వారిని సమరసంగా పంపించేయాలనీ లేని ఏడలా పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరుతూ ఫైర్ ఆక్సిడెంట్ అవకుండా తాగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో SI ప్రభాకర్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, మాజీ ఎంపీటీసీ చిలుగురి గోపాల్ రెడ్డి, బీజేపీ నాయకులు కల్లెం రవికాంత్ రెడ్డి, యూత్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మొయినార్టీ నాయకులు అన్ను, కూతుబ్, వివిధ యువజన సంఘం నాయకులు, పోలీస్ అధికారులు, వినాయక మండపం నిర్వాహకులు, సభ్యులు ముస్లిం మొయినార్టీ సోదరులు, ప్రతీక విలేకరులు, తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

# ఈ జిల్లాల వాళ్లు జాగ్రత్త..!

**జయభేరి, చర్ల, ఆగస్టు 17 :**




వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ అల్పపీడనం రానున్న 24 గంటల్లో మరింత బలపడి వాయుగుండంగా ఏర్పడే అవకాశం ఉంది. ఈ వాయుగుండం దక్షిణ ఒడిస్సా, ఉత్తరాంధ్ర తీరాల సమీపంలో ఆగస్టు 19 మధ్యాహ్నానికి తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఈ ఎఫెక్ట్ తెలంగాణ పై ఉండకపోవచ్చు. కానీ ప్రస్తుతం వాయువ్య బంగాళాకాతంలో కొనసాగుతున్న అల్పపీడనం, రుతుపవన ద్రోణి, ఉపరీతల ఆవర్తనం కారణంగా వచ్చే మూడు రోజులు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆగస్టు 17న భారీ, అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఆగస్టు 18న వర్షాల తీవ్రత మరింత పెరిగి అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 17న 5 జిల్లాలకు అతి భారీ, 12 జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణ శాఖ. కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడతాయని ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆగస్టు 17న అదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆగస్టు 18న ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిలాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. ఆగస్టు 18న జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం జిల్లాలో అతి భారీ వర్ష సూచన చేసింది.

# గణపతి.. బాల త్రిపుర సుందరి.. వాసవి కన్యకా పరమేశ్వరి హోమం

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం మాడవీధుల చుట్టూ రథయాత్ర సేవలో పాల్గొన్నందుకు స్వర్ణ రథ కమిటీ ఆధ్వర్యంలో స్వర్ణ రథం ఏర్పాటు చేశారు. స్వర్ణ రథము అద్భుత శిల్ప కళ నైపుణ్యముతో తెలంగాణ రాష్ట్రంలోనే ప్ర ప్రధముగా వాసవి మాతకు బంగారు పూతతో చేయబడిన స్వర్ణ రథం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈరోజు ముఖ్యఅతిథిగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఉదయం 7 గంటలకు పుణ్యాహవాచనం పంచాంగం ప్రాశనం రక్షాబంధనం యాగశాల ప్రదేశం గోమాత పూజ దీపారాధన తదుపరి మహా గణపతి హోమం బాల త్రిపుర సుందరి హోమం శ్రీ వాసవి మాత హోమం, ఆవాహిత దేవత ప్రధాన కలశ ఆవాహన హోమాలు జరిగాయి. ఈ యాగాలలో 50 హోమగుండాలలో 250 మంది దంపతులు హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ రథ కమిటీ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య కార్యదర్శి వనపర్తి మురళి కోశాధికారి వాసా వెంకటేశ్వర్లు కార్యనిర్వాహక కార్యదర్శి రాచమల్ల వెంకటేశ్వర్లు (RVT) పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు చీదళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ, దొడ్డి వెంకటేశ్వర్లు, కర్నాటి జనార్ధన్, గుండా రాజారావు, సముద్రాల సహదేవ్ (వాసవి క్లబ్ అధ్యక్షులు) నీల సంజీవ్ కుమార్ , ఉప్పల శ్రీనివాసులు కర్నాటి పురుషోత్తం, సోమ నరేందర్, గోవింద సుమన్, ఆలంపల్లి ప్రవీణ్ వాసవి మహిళా సభ్యులు పందిరి జ్యోతి, చీదల్ల శ్రీదేవి, నీలా స్వప్న, రాచమల్ల గీత, సముద్రాల రేణుక సింహం కుంచకూరి శిరీష, మంచి కంటి పద్మ ,కుంచకూరి రవళి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తాం

- మధురపురి కాలనీలో డ్రైనేజ్ సమస్యలపై కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పర్యటన

**జయభేరి, గడ్డిఅన్నారం :**



గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని మధురపురి కాలనీ రోడ్ నెంబర్ 2 వద్ద ఇటీవల నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్ వద్ద డ్రైనేజీ పైప్ లైన్ తరచూ నిండిపోయి రోడ్లపైకి ఉప్పొంగిపోతున్న నేపథ్యంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారు HMWS&SB అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో కమర్షియల్ షాప్స్, బాయ్స్ మరియు లేడీస్ హాస్టల్స్ ఎక్కువగా ఉండడం వలన జనాభా పెరిగి డ్రైనేజీ పైప్ లైన్ సరిపోక తరచూ ఓవర్‌ఫ్లో సమస్యలు వస్తున్నాయని స్థానికులు, వ్యాపారులు కార్పొరేటర్ కి తమ సమస్యలు తెలియజేశారు. దుర్వాసనతో పాటు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రతిరోజూ వేలాదిమంది ప్రజలు ఈ రోడ్డుపై షాపింగ్ కోసం వస్తారు. డ్రైనేజీ సమస్య వల్ల కస్టమర్లు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో మా వ్యాపారాలు కూడా దెబ్బతింటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. మధురపురి కాలనీలో హాస్టల్స్, కమర్షియల్ షాప్స్ అధికంగా ఉండడం వలన డ్రైనేజీ పైప్ లైన్ సామర్థ్యం సరిపోక తరచూ ఇలాంటి సమస్య వస్తోంది. దీనికి శాశ్వత పరిష్కారం దిశగా అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాం. త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపిస్తాం అని తెలిపారు. మధురపురి కాలనీ రోడ్ నెంబర్ 2 వద్ద రోజూ వేలాదిమంది ప్రజలు షాపింగ్ కోసం వచ్చి వెళ్తున్నందున, వీరికి రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా తక్షణమే చర్యలు చేపడతామని కార్పొరేటర్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో HMWS&SB సిబ్బంది, మధురపురి కాలనీ వాసులు, స్థానిక వ్యాపారులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నీలాకాశం వైపు కలలు

- మనిషి యాత్రల అంతులేని వెలుగు

**జయభేరి, హైదరాబాద్ :**

భూమి మీద తన పాదాలు ఉంచినా, మనిషి చూపు ఎప్పుడూ ఆకాశాన్నే వెతికింది, నక్షత్రాల కాంతిని తాకాలని కలలు కనింది, చంద్రుని చల్లని వెలుగులో తనను తాను మరిచిపోయింది, విశ్వం విస్తారాన్ని చూసి తన పరిమితిని అర్థం చేసుకుంది, ఆ పరిమితిని దాటాలని తపనపడింది. ఈ తపనలోంచే అంతరిక్ష పరిశోధనల పునాది పడ్డది, యంత్రాల శబ్దం వెనుక మానవ హృదయం కొట్టుకున్న ఆశ వుంది, ప్రతి రాకెట్ గర్జనలో మానవ ఆత్మవిశ్వాసం ప్రతిధ్వనిస్తోంది. ప్రతి సంవత్సరం జరిగే అంతరిక్ష వారోత్సవాలు ఈ కలల యాత్రను స్మరింపజేస్తాయి, అవి కేవలం శాస్త్రీయ ప్రదర్శనలు కాదు, అవి మానవ కల్పనకు ఆహ్వాన పత్రాలు, విద్యార్థుల కళ్లలో మెరుపులు నింపే దారులు, శాస్త్రజ్ఞుల మనసుల్లో కొత్త ప్రశ్నలు రేపే సందర్భాలు, సాధారణ మనిషికి అంతరిక్షం దూరమైనది కాదని చెప్పే వేదికలు, మానవ చరిత్రను ఒకే తంతిలో కట్టి విశ్వాన్నీ కలిపే క్షణాలు. భారత అంతరిక్ష యాత్రలు ఈ విశ్వగాథలో ప్రత్యేక పుటలు రాశాయి, ఒకప్పుడు చేతి వనరులతో ప్రయోగాలు చేసిన దేశం నేడు ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తోంది, చంద్రయాన్ భూమి కలలను చంద్రునిపై ముద్రిస్తే, మంగళయాన్ మానవ కల్పనను ఎర్రగ్రహానికి చేర్చింది, ఇవి కేవలం జెండా ఎగరడం కాదు, భూమి జీవనానికి ఉపకరించే మార్గాలు, వ్యవసాయానికి సహాయం చేసే ఉపగ్రహాలు, వాతావరణాన్ని ముందుగానే చెప్పే దిశానిర్దేశాలు, సమాజానికి భద్రత కలిగించే రక్షణ కవచాలు, ఇవే భారత అంతరిక్ష ప్రయోగాల గుండె చప్పుడు.

భవిష్యత్తు వైపు చూపు తిప్పినప్పుడు మరింత విశాలమైన దారులు కనిపిస్తాయి, చంద్రునిపై ఇళ్లు కట్టుకోవడం, మంగళగ్రహంలో పంటలు పండించడం, విశ్వంలోని సౌరశక్తిని నేరుగా భూమికి తెచ్చుకోవడం – ఇవన్నీ నేడు ఊహలే అయినా రేపు వాస్తవాలవుతాయి, విశ్వం మానవుడి రెండవ గృహంగా మారే అవకాశం ఉంది, ఈ ప్రయాణం కేవలం సాంకేతిక విప్లవం కాదు, ఇది మానవ చరిత్రలో కొత్త సంస్కృతికి ఆరంభం కావచ్చు, భూమి మాత్రమే కాదు, విశ్వమంతా మానవ కీర్తిని ప్రతిధ్వనించే వేదిక కావచ్చు. అంతరిక్షం వైపు మనిషి అడుగులు కేవలం శాస్త్రం గూర్చిన శోధనలు కాదు, అవి మానవ మనసు లోతుల్లోనుంచి వచ్చే కలల ప్రతిబింబాలు, ఆ కలలే తరతరాలకి స్ఫూర్తి, ఆ ఆరాటమే మన భవిష్యత్తు, ఆకాశాన్ని తాకాలనే ఈ కాంక్ష ఎప్పటికీ ఆగదు, ఎందుకంటే విశ్వం ఎంత విస్తారమో అంతే విస్తారంగా మన ఆశలూ విస్తరించాయి, నక్షత్రాల మధ్య మనకో స్థానం కలుగుతుందని నమ్మకం మరింత బలపడింది, రేపటి మానవజాతికి దారిని చూపే కాంతి అంతరిక్షమే అని ఈ యాత్ర స్పష్టం చేస్తోంది.



డా. చిటికెన కిరణ్ కుమార్
ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు
ఐ బి ఆర్ ఎఫ్ సభ్యులు
సెల్: 9490841284



## పరేడ్‌లో జంటగా కనిపించిన విజయ్ దేవరకొండ రష్మిక..

అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన 43వ వార్షిక ఇండియా డే పరేడ్ గ్రాండ్‌గా జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ ఉత్సవాలుగా జరుపుకునే క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ప్రతి సంవత్సరం ఈ పరేడ్‌ను నిర్వహిస్తూ వస్తుంది. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో అతిపెద్ద భారతీయ పరేడ్ అయిన "ఇండియా డే పరేడ్" అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వేలాదిమంది భారతీయ అమెరికన్లు, విదేశీ స్నేహితులు హాజరయ్యారు. ప్రముఖ సినీతారలు రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి 2025 సంవత్సరానికి గాను "గ్రాండ్ మార్షల్స్"గా హాజరై పరేడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరిద్దరూ భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతినిధిగా చాటి చెప్పారు. వేదికపై కాంగ్రెస్ సభ్యుడు శ్రీ థానేదార్, న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్, పార్లమెంటు సభ్యుడు సత్నామ్ సింగ్ సంధు తదితర ప్రముఖులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయుల ఐక్యత, శ్రమ, సంస్కృతి విశిష్టతను వారు కొనియాడారు. "భారత్ వెలుపల అతిపెద్ద పరేడ్ వేడుకను న్యూయార్క్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం రూపంలో జరుపుకున్నాం. వేడుకల్లో పాల్గొన్న అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ పరేడ్‌ను ఇంత గొప్పగా నిర్వహించినందుకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ NYNJNEకి ప్రత్యేక ధన్యవాదాలు అని కాన్సులేట్ పేర్కొంది. దేశం దాటి ప్రపంచానికి భారత్ గొప్పతనాన్ని చాటి చెప్పే ఈ వేడుక, భారతీయులు గర్వపడేలా చేసింది. ఇక ఈసారి న్యూయార్క్‌లో జరిగిన ఇండియన్ పరేడ్ లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న గెస్టులుగా హాజరు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఇద్దరూ కలిసి పరేడ్ లో పాల్గొనడంతో వారి ఇద్దరి ఫోటోలు, వీడియోలు వైరల్ గా మారాయి. ఇక ఇప్పుడు సమ్మె కారణంగా షూటింగ్స్ ఆగడంతో పరేడ్ తర్వాత రష్మిక విజయ్ వెకేషన్ వెళతారనే చర్చ నడుస్తుంది.

## 45ఏండ్ల తర్వాత తెలుగులో?



బాలీవుడ్ అగ్ర నటుడు అనిల్‌కపూర్ తన కెరీర్ ప్రారంభంలో తెలుగులో నటించారు. ఆ సినిమా పేరు 'వంశవృక్షం'. దర్శకుడు బాపు. మళ్లీ ఇన్నాళ్లకు తెలుగులో ఆయన నటించనున్నట్టు విశ్వసనీయ సమాచారం. తమిళ హీరో సూర్య కథానాయకుడిగా, టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. సితార ఎంటైర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'విశ్వనాథ్ అండ్ సన్స్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్ చేశారు.

ఈ సినిమాలోనే అనిల్‌కపూర్ కీలకమైన పాత్ర పోషిస్తున్నారట. వెంకీ అట్లూరి ఇప్పటివరకూ రాసిన స్క్రిప్టులన్నింటిలో ఈ స్క్రిప్ట్ చాలా బాగా వచ్చిందని ఇన్‌సైడ్ టాక్. మమితాబైజు కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి జి.వి.ప్రకాశ్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాకు చెందిన మరిన్ని అప్‌డేట్స్ త్వరలో రానున్నాయి.

## అసలు విషయం చెప్పిన బ్యూటీ



బ్రహ్మముడి సీరియల్ ద్వారా బుల్లితెర ప్రేక్షకులకి మరింత దగ్గరైంది హమీదా.. ఈ సీరియల్ లో స్వప్న అనే పాత్రలో నటించి మెప్పించింది. ఈ సీరియల్ లో ఆమె పాత్ర మొదట్లో నెగిటివ్ రోల్ లో ఉన్నప్పటికీ ఆతర్వాత ఆమె పాత్రను పాజిటివ్ యాంగిల్ లోకి మార్చారు. ఈ క్యారెక్టర్ తో మంచి పాపులారిటీ సొంతం చేసుకుంది. ఆతర్వాత ఆ సీరియల్ ఆమె పాత్ర నుంచి తప్పించారు. ఆతర్వాత ఓ ఓటీటీలో డాన్స్ షోలో మెంటర్ గా చేసింది హమీద. సీరియల్స్ లో చాలా పద్ధతిగా చీర కట్టులో కనిపించే ఈ బ్యూటీ బయట మాత్రం చాలా హాట్ లుక్ లో కనిపించి ఆకట్టుకుంటుంది. సీరియల్స్ ను ఫాలో అయ్యేవారికి ఈ అమ్మడిని పద్ధతిగా చూస్తే ఉంటారు. కానీ సోషల్ మీడియాలో ఈ బ్యూటీ చేసే రచ్చ మాత్రం మాములుగా ఉండదు. తాజాగా హమీద చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హమీద మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. బిగ్ బాస్ తో పాపులర్ అయిన శివ యాంకర్ గా చేసిన ఇంటర్వ్యూలో హామీదను.. నువ్వు చర్చ్ కి వెళ్తావు, మసీదుకు వెళ్తావు, గుడికి వెళ్తావు స్పెషల్ ఏంటి.? అని అడిగాడు. దానికి హమీద సమాధానమిస్తూ.. నేను చిన్నప్పటి నుంచి చదివిని స్కూల్ సపరేట్ ముస్లిమ్ స్కూల్ కాదు.. మా స్కూల్ లో పూజ , సరస్వతీ పూజ ఉండేది. సరస్వతి పూజ ఒకటి, దుర్గా పూజ ఒకటి. కాళీమాత పూజ నా ఫ్రెండ్స్ తో తిరగడం వల్ల అలవాటు అయ్యింది. అప్పుడు నేను కలకత్తాలో ఉండేదాన్ని.. అక్కడ హిందూ, ముస్లిం డిఫరెన్స్ ఉండదు. ఇప్పుడు నేను ముస్లిం అమ్మాయి అని ఎవరికి తెలియదు. గూగుల్‌లోనే నా రిలీజియన్ హిందూ అని ఉంటుంది. కాబట్టి తనకు ఆ డిఫరెన్స్ లేదని చెప్పుకొచ్చింది హమీద ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

## కేక పెట్టించిన కృతి పాప..



కృతి శెట్టి తెలుగు, తమిళ సినిమాల్లో పని చేస్తూ బిజీగా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్. చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. కృతిశెట్టికి 2021లో వచ్చిన తెలుగు చిత్రం ఉప్పెనతో గుర్తింపు లభించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 100 కోట్లకు పైగా వసూలు చేసి విజయం సాధించింది. బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కిన ఉప్పెన సినిమా భారీ విజయాన్ని అందుకుంది. అలాగే ఈ సినిమాలో కృతిశెట్టి నటనకు ప్రశంసలు అందాయి. ఆ తర్వాత ఆమె శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు వంటి చిత్రాల్లో నటించి వరుస విజయాలతో హ్యాట్రిక్ సాధించింది. అయితే, ఆ తర్వాత ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, కస్టడీ, మనమే వంటి కొన్ని చిత్రాలు కమర్షియల్ గా నిరాశపరిచాయి. దీంతో తెలుగులో కృతిశెట్టికి అవకాశాలు తగ్గాయి. ప్రస్తుతం ఈ చిన్నది తమిళ సినిమాలపై దృష్టి సారించింది. మూడు తమిళ ప్రాజెక్టుల్లో నటిస్తోంది. ప్రస్తుతం ఈ చిన్నది ప్రదీప్ రంగనాథ్ సరసన ఓ సినిమాలో నటిస్తుంది. లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాకు విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇక కృతిశెట్టి సినిమాల స్పీడ్ తగ్గించేసింది. కెరీర్ బిగినింగ్ లో వరుస సినిమా ఆఫర్స్ అందుకున్న ఈ చిన్నది. ఆతర్వాత ఆఫర్స్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఎదురైంది. ఉప్పెన సినిమా, బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ సినిమాతర్వాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. ప్రస్తుతం సినిమాలతో కంటే సోషల్ మీడియాతో బిజీగా మారిపోయింది ఈ చిన్నది.

## రెండేళ్లలో మెగా హీరోలు 8 ఫ్లాపులు ఇచ్చారా.. బన్నీ ఒక్కడే నిలబడ్డాడు..!



టాలీవుడ్‌లో మెగా ఫ్యామిలీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మెగా ఫ్యామిలీ నుంచి చిరంజీవి, పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, అల్లు శిరీష్ లాంటి ఎనిమిది మంది హీరోలు ఉన్నారు. వీరి సినిమాలు ప్రతీ ఏడాది ప్రేక్షకుల ముందు వస్తుంటాయి. కానీ, ఇటీవల కాలంలో వీరి సినిమాలు బాక్సాఫీస్ దగ్గర సత్తా చూపలేకపోతున్నాయి. గత రెండు సంవత్సరాల్లో ఈ కుటుంబానికి చెందిన ఎనిమిది సినిమాలు డిజాస్టర్లుగా నిలిచి, దాదాపు రూ.400 కోట్లకు పైగా నష్టాలను తీసుకొచ్చినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అల్లు అర్జున్ మాత్రం పుష్ప 2తో ఇండస్ట్రీ రేంజ్ హిట్‌ను అందుకున్నారు. మిగిలిన మెగా హీరోలతో పోలిస్తే ఆయన సినిమా కమర్షియల్‌గా కూడా భారీ విజయాన్ని సాధించింది. 2023లో చిరంజీవి హీరోగా వచ్చిన భోళా శంకర్ సినిమా ఘోర పరాజయాన్ని చవిచూసింది. మెహర్ రమేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం తక్కువ బజ్‌తో వచ్చినా, ఆఖరికి రూ.55 కోట్ల వరకు నష్టం మిగిల్చినట్టు సమాచారం.ఇక పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద అతిపెద్ద డిజాస్టర్‌గా నిలిచి రూ.85 కోట్ల నష్టం మిగిల్చింది. అలాగే, సాయి ధరమ్ తేజ్‌తో కలిసి నటించిన బ్రో చిత్రం కూడా డిజప్పాయింట్ చేసి రూ.40 కోట్ల నష్టాన్ని తీసుకొచ్చింది. పవన్ నుండి రాబోయే ఓజీపై మెగా అభిమానుల ఆశలు పెట్టున్నారు. ఇక శంకర్ దర్శకత్వంలో తెరకెక్కి భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చిన గేమ్ ఛేంజర్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ చిత్రం సంక్రాంతికి విడుదలై భారీ హైప్ మధ్య రిలీజ్ అయినా, చివరకు దాదాపు రూ.100 కోట్ల నష్టాన్ని మిగిల్చింది. వరుణ్ తేజ్ నటించిన గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్, మట్కా..ఈ మూడు సినిమాలూ వరుసగా ఫెయిలయ్యాయి. ఈ మూడు చిత్రాలు కలిపి దాదాపు రూ.80 కోట్ల నష్టాన్ని తెచ్చినట్టు ట్రేడ్ వర్గాల అంచనా. ఉప్పెనతో మంచి హిట్ అందుకున్న వైష్ణవ్ తేజ్, ఆ తర్వాత వచ్చిన సినిమాలతో అదెంతా నిలబెట్టుకోలేకపోయాడు. ఆదికేశవ చిత్రం పెద్దగా ఆడకపోవడంతో దాదాపు రూ.27 కోట్ల నష్టం మిగిలిందని సమాచారం. ఇలా గత రెండు సంవత్సరాల్లో మెగా ఫ్యామిలీ నుండి వచ్చిన ఎనిమిది సినిమాలు డిజాస్టర్‌గా నిలిచి, కలిపి రూ.400 కోట్ల వరకు నష్టాలు తీసుకొచ్చాయని అంటున్నారు. ప్రస్తుతం మెగా అభిమానులంతా మరికొద్ది రోజులలో విడుదల కానున్న ఓజీ, విశ్వంభర, లాంటి సినిమాలపై చాలా హోప్స్ పెట్టుకున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314**. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com